నానో యూరియా వల్ల లాభాలు: వ్యవసాయ శాఖ అధికారి సౌజన్య

విశాలాంధ్ర-యస్ .రాయవరం : నానో యూరియా డిఏపిల వినియోగం వల్ల రైతుకు ఎంతో లాభం అని మండల వ్యవసాయ శాఖ అధికారి సౌజన్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లి వాకపాడు గ్రామాల్లో నానో ఏరియా నానో డీఏపీలపై డ్రోన్ ద్వారా పిచికారి విధానం నమోనా ప్రయోగించరాదు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... వ్యవసాయం సులభతరంగా చేయడంతో పాటు నాణ్యమైన పంట పండించడం జరగడంతో పాటు రసాయన ఎరువులు వినియోగం తగ్గించడం జరుగుతుందన్నారు .దీని ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు తుమ్మపాల నాగేశ్వరరావు, సాగునీటి సంఘ అధ్యక్షులు ఆదినారాయణ ప్రకాష్, బ్యాంక్ డైరెక్టర్ రమణ ,వ్యవసాయ సహాయకులు దినకర్, అమృత తదితరులు పాల్గొన్నారు.

కృష్ణదేవి పేట గార్డు పదోన్నతి పై తాజంగి బదిలీ
సెక్షన్ ఆఫీసర్" ఎరుకులమ్మ

విశాలాంధ్ర-గొలుగొండ : మండలం కృష్ణదేవి పేట అటవీ రేంజ్ పరిధిలో అటవీశాఖ లో గార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎరుకులమ్మ కు పదోన్నతి పొందడంతో చింతపల్లి మండలం తాజంగి సెక్షన్ ఆఫీసర్ గా బదిలీ అయ్యారు. ఈమె గతం లో కృష్ణదేవి పేట గార్డుగా గత మూడేళ్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించి అటవీ సంపద పరిరక్షణ, అక్రమ కలప నిర్మూలన వంటి వాటిపై ప్రత్యేక నిఘా పెట్టారు. దీంతో పదోన్నతి పై బదిలీ కావడంతో ఈ ప్రాంతంలో పోస్ట్ ఇక్కడ ఖాళీ ఏర్పడింది. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గార్డు పోస్టును భర్తీ చేయాలని ఈ ప్రాంత ప్రజానీకం కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

విశాలాంధ్ర-కే కోటపాడు : గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నివారణకు డ్రోన్ కెమెరాల సాయంతో స్థానిక పోలీసులు నిఘా చర్యలు చేపడుతున్నారు. కె కోటపాడు ఎస్ఐ ఆర్ ధనుంజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రోన్ ను ఎగరవేశారు. చుట్టుపక్కల గ్రామాల్లోనూ గ్రామ పొలిమేరలోనూ , శివారు ప్రాంతాలు, తోటలు, పార్కులు బహిరంగ ప్రదేశాలు డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం గంజాయి వినియోగం చైన్ స్నాచింగ్ వంటి చట్టవ్యతిరేక పనులను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు . అలాగే నేరాలకు పాల్పడిన వ్యక్తులపై ఆధారాలతో కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల్లో చట్ట పాలనపై నమ్మకం కుదిరేందుకు ఈ డ్రోన్ నిఘా దోహదపడుతుందని అన్నారు. డ్రోన్ కెమెరాను పలువురు ఆసక్తిగా తిలకించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలో ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. వెంకటనగరం శివారు రాజానగరం గ్రామానికి చెందిన సిరిపిల్లి రాజు కు రూ.49,154, గరికిన శ్రీను కు రూ.45 వేలు, మంగవరం గ్రామానికి చెందిన కుందూరు మహాలక్ష్మి కి రూ. 28,920 ల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మజ్జూరి నారాయణరావు, మలిపెద్ది వెంకటరమణ, గొల్లపల్లి నాగు, కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు, వంకా శివ, వంకా హరి తదితరులు పాల్గొన్నారు.

యూరియాపై ప్రతిపక్షాల దుష్ప్రచారం

విశాలాంధ్ర-కశింకోట: మండలంలోని ఎలాంటి యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని జనసేన పార్టీ నాయకులు కర్రి వెంకట సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తాళ్లపాలెం ఎరువులు షాపు ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామకృష్ణ (రాంకి)లు సూచనలు మేరకు కశింకోట,తాళ్లపాలెం గ్రామంలో ఎరువులు షాపులో యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అవసరమైతే జిల్లా అధికారులతో ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడి యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.యూరియా కొరత అంటూ వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులు ఆందోళన చెందవద్దని, సాగు మేరకు మండలంలోని యూరియా సరఫరా జరుగుతుందన్నారు. యూరియా తక్కువ ఉన్నప్పుడు అధికారులు సమాచారం ఇస్తే అందుబాటులో యూరియా ఉండే విధంగా చూడడం జరుగుతుందని షాప్ యాజమాన్యానికి తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండలం లో విజయరామరాజు పేట లో తులసీ కళ్యాణ మండపంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శేషుకుమార్, సిహెచ్ మధుకృష్ణ లు ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతిరాజు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల వ్యవస్థని కాపాడుకోవడానికి కృషి చేయాలని, అధికారుల అసంబద్ధ నిర్ణయాల వలన విద్యావ్యవస్థ తిరోగమనం లో పయనిస్తుందని, ఇటువంటి చర్యలని వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయులు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు తమరాన త్రినాధ, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ధర్మరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.ఎన్నికల అధికారులు గా మహాలక్ష్మినాయుడు, దేముడుబాబులు వ్యవహరించారు.మండల శాఖ ఉపాధ్యక్షులుగా గల్లా గణేష్, నారాయణరావు, రాజు, ప్రసాదరావు, కార్యదర్శులుగా .ప్రసాద్, పల్ల గణేష్, లక్ష్మి, జిల్లా కౌన్సిలర్స్ గా అంజి మాస్టారు, రమణారావు, కృష్ణవేణి, లీలావతి తదితరులు ఎంపిక అయ్యారు.

దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-అచ్యుతాపురం/ యలమంచిలి: దొంగ తనాలకు పాల్పడు తున్న నిందితులను అచ్యుతాపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు . వారి వద్ద నుండి దొంగతనం చేసిన డబ్బులు రూ.7,650 రికవరీ చేశారు . స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసులు వివరాలను వెల్లడిస్తూ అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ , రాంబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దేవాలయాలలో గత రెండు నెలలుగా జరుగుతున్న దొంగతనాల పైన జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు డిఎస్పీ విష్ణు స్వరూప్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు నియమించి దర్యాప్తు చేసినట్లు పోలీసులు తెలిపారు . దర్యాప్తులో ఈనెల 5వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో అచ్యుతాపురం పోలీస్ లకు రాబడిన సమాచారంపై మార్టూరు జంక్షన్ వైపు నలుగురు వ్యక్తులు వెళుతుండగా వారిని చూసి పట్టుకొని అదుపులోనికి తీసుకొని విచారించగా వారు గత రెండు నెలల కాలంగా జోగన్నపాలెం , మార్టూరు , దొరైపాలెం , పైలవానిపాలెం , రాంబిల్లి మండలం వెంకటాపురం పరిధిలో గల ఐదు దేవాలయాల్లో హుండీలను చోరీ చేసినట్లు తెలిపారన్నారు . దర్యాప్తులో సదరు వ్యక్తుల్లో ముగ్గురు మైనర్ బాలురు , కరణం జయంత్ తండ్రి గోపాలకృష్ణ , వయసు 19 సంవత్సరాలు నివాస స్థలము పంచదార్ల గ్రామం, రాంబిల్లి మండలం, అనకాపల్లి జిల్లా అని చెప్పినారు . పై ముగ్గురు పంచదార్ల గ్రామం రాంబిల్లి మండలానికి చెందిన వారని గుర్తించినట్లు తెలిపారు . దొంగతనాలు జరగకుండా వీలైనంత వరకూ సి.సి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలని , దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు పోలీసు వారికి తెలియపరచాలన్నారు .గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు .

ఉన్నతమైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: ఉన్నతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు పాత్ర కీలకమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు.శుక్రవారం స్థానిక ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. హాజరైన మంత్రి మాట్లాడుతూ. సంతృప్తికరమైన ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించి అంచలంచెలుగా రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయులు ముందడుగు వేయాలని అన్నారు. ఉపాధ్యాయులే విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. బాలలను మంచి విద్యార్థిగా మార్చేదే విద్యే అని, విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం ఇవ్వాలని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చిన తాను ఇప్పుడు ఈ స్థాయిలో ఉండడానికి ఉపాధ్యాయ వృత్తే కారణమని తెలిపారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యాశాఖను ప్రక్షాళన చేశారని,కొత్త టీచర్స్ నియామకం ఉత్తర్వులు కూడా త్వరలోనే జారీ చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య సుహృద్భావ వాతావరణం కల్పించుటకు ప్రతీ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించడం జరిగిందన్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యేలా భోదనలో మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయుల కృషితో 2024 , 25 సంవత్సరం లో రాష్ట్రస్థాయిలో జిల్లా ఉత్తీర్ణత శాతం 5వ స్థానానికి తెచ్చామన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష తప్పిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలు కట్టించి, తద్వారా 80 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి పాఠశాలలో యూత్ క్లబ్, సైన్స్ క్లబ్, మారకద్రవ్యాల నిరోధక కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి క్లాస్ కు తల్లిదండ్రులతో వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి విద్యార్థుల హాజరు, హోమ్ వర్క్ వివరాలు తెలియజేయాలని, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ సంవత్సరం పుస్తకాలు, యూనిఫామ్ విద్యార్థులకు సకాలంలో అందించడం జరిగిందన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా 39 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించారు. అవార్డులు అందుకున్న వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 6మంది, స్కూల్ అసిస్టెంట్స్ 20 మంది, ఎస్ జి ఎస్ టి బెస్ట్ టీచర్ 13మంది ఉన్నారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు, ఇతర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

రైతులను పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం
మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్

విశాలాంధ్ర-సబ్బవరం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా రైతులు పరిస్థితి మరింత దయనీయంగా తయారైందని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు ఆరోపించారు. మండలంలోని ఇరువాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రైతులను పూర్తిగా గాలికి వదిలేసి వాళ్ళ సమస్యలను కనీసం పరిష్కరించి దాఖలలు లేవు.అదివిధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అన్నదాత సుఖీభవ అని పథకం తో రైతులకు పూర్తిగా మోసం చేశారు. కనీసం ఇచ్చిన హామీలును కూడా అమలు చేయరు.జగన్ హయంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంది.కూటమి ప్రభుత్వం కనీసం వ్యవసాయానికి ఇన్సూరెన్స్ పాలసీ కూడా పంటలకు లేదూ. ఈ రోజు పంటలకు యూరియా కూడా రైతులకు అందుబాటులో లేక బ్లాక్ మార్కెట్ లో కొనుగోలు చేస్తున్న పరిస్థితులు నెలకొందని అన్నారు.ఈ నెల 9వ తేదీన ఆర్డీవో కార్యాలయంలో రైతుల సమస్యల పై పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరుగు తుంది. ఈ రైతు పోరు నిరసన కార్యక్రమానికి పెందుర్తి నియో జకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోటాన రాము,గండి రవికుమార్,వనం అచ్చంనాయుడు, ఉప్పిలి కనకరాజు,మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు,కోన రామారావు,గొరపల్లి శ్రీను,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సురేష్ రాజ్,ఎంపీటీసీ కర్రి అప్పారావు,గాలిభిమవరం సర్పంచ్ రాజేష్,మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, వార్డు అధ్యక్షులు రాపర్తి మాధవరావు, ఎడ్లనాయుడు, సిరపురపు వాసు, వేపాడ శ్రీను, జతిన్, సాయిరాం పాత్రుడు, తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా రవికుమార్ కు అవార్డు

విశాలాంధ్ర-పాయకరావుపేట: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా మండలంలోని గుంట పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఈటి గా పనిచేస్తున్న తెనాలి రవికుమార్ ఎంపిక య్యారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు రవికుమార్ ను అభినందించారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా రామాచార్యులు

విశాలాంధ్ర-యస్.రాయవరం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎ.వి.రామా చార్యులు అవార్డు అందుకున్నారు .మండల కేంద్రం ఎస్ .రాయవరం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న రామాచార్యులు ను ఎంపిక చేయడం తో శుక్రవారం అనకాపల్లి లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ,కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు .ఈ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు .

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన గంగాధర్

విశాలాంధ్ర-చోడవరం: మండలంలో గౌరీపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్లో సోషల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పివిజిఎన్ గంగాధర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను జిల్లా కలెక్టర్ విజయకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతను మండల విద్యాశాఖ అధికారులు పాండురంగారావు, సింహాచలం, సహ ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు అభినందించారు.

గెడ్డం బుజ్జిని పరామర్శించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పాయకరావుపేట : ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని గుంటపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జిని, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గెడ్డం కన్నబాబు, గొర్రెల రాజబాబు, గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, పల్లి దుర్గారావు, ఆచంట దొర, యగదాసు నానాజీ, వెలగా సుధాకర్, సింగంపల్లి శ్రీను, నారపురెడ్డి పద్మావతి, నల్లల రత్నాజీ, కర్రి బాబూరావు, జగ్గన్నదొర, గీసాల పద్మావతి, సుంకర సూరిబాబు, తుమ్మల గణేష్, నాగేశ్వరరావు, నక్కా సాంబయ్య, శంకర్ పాల్గొన్నారు.

చోడవరం సబ్ జైల్ లో ఇద్దరు ఖైదీల పరారీ...

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం సబ్ జైల్ నుండి శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయం లో ఇద్దరు రిమాండ్ ఖైదీలు సినిమా లో చూపిన విధం గా పరారయ్యారు. వారిలో బెజవాడ రాము మరియు నక్క రవికుమార్ అనే ముద్దాయిలున్నారు. సబ్ జైల్లోని జైల్ వార్డెన్ తలపై సుత్తితో దాడి చేసి జైలు నుండి పారిపోయిన ట్లు తెలిపారు. ఈ ముద్దాయిల్లో బెజవాడ రాము అనే వ్యక్తి చోరీ కేసులో నిందితుడు. నక్కా రవికుమార్ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తుండగా పెన్షన్ సొమ్మును మాయం చేసిన కేసు లో జైల్ నిందితులు...దీని పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నారు.

మండలంలో యూరియా కొరతలేదు...

విశాలాంధ్ర-యలమంచిలి: అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులు యూరియా కొరకు ఇబ్బంది పడకూడదు అని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ మండలములో 5330 ఎకరాల వరి విస్తీర్ణం గాను ఇప్పటికి 3100 ఎకరాలు సాగు అవ్వగా ఇప్పటికీ 283 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు ఇవ్వడం జరిగింది.అన్ని రైతు సేవ కేంద్రములతో పాటు గా లక్కవరం సొసైటీ వాళ్ళకు యూరియా ఇండెంట్ పెట్టడం జరిగింది అని, మొదట విడత గా వరి పంట కి ప్రాధాన్యం ఇస్తూ తరవాత పశుగ్రాసం , ఉద్యాన పంటలకు వేసుకో వలసింది గా రైతులను ఉద్దేశించి మాట్లాడారు.యూరియా ప్రస్తుతం 30 మెట్రిక్ టన్నులు ఎలమంచిలి, లైన్ కొత్తూరు , షెకీల పాలెం మరియు పులపర్తి గ్రామాలలో అందుబాటులో ఉంది అని తెలిపారు ,అవసరం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాల్సింది గా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరహాలు, ఎంపిడిఓ కొండలరావు , ఎస్సై ఉపేంద్ర పాల్గొన్నారు.

యూరియా కన్నా నానో యూరియా మిన్న
మండల వ్యవసాయ అధికారి జి మోహన్ రావు

విశాలాంధ్ర-యలమంచిలి: యలమం చిలి మండలంలో రామారాయుడు పాళెం గ్రామంలో నానో యూరియా పైన అవగాహన కల్పించడం జరిగింది.ఎకరానికి 500 ml నానో యూరియా ద్రావణం 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లు అయితే వరి తో పాటుగా అన్ని రకముల పంటలకు తక్కువ మరియు వాతావరణ ముప్పు కి ఎటువంటి హానికరం ఉండదు అని తెలియజేస్తూ తదనంతరం పొలంబడి కార్యక్రమం చేపట్టి రైతులలో చీడ పీడలు,నూతన సాంకేతిక పద్ధతిలో అవగాహన కల్పిస్తూ ఈ యొక్క కార్యక్రమం చేపట్టి రైతులలో చైతన్యం తేవడం జరిగింది అని తెలపడం జరిగింది. మండలంలో 20 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటు లో ఉంది అని కావలసిన వారు ఆధార్ తో పాటు గా వ్యక్తి యొక్క 1%దీ% తీసుకు రావాలని వరి పంటలకు వాతావరణ దృశ్య ఎక్కువ యూరియా ఎరువులు వేసినట్లు అయితే దోమ పోటు ,పాము పొడ తెగులు ఎక్కువ ఆశించే అవకాశం ఉన్నందున తక్కువ పరిమాణం యూరియా ఎరువు వాడాలి అని అలాగే కాంప్లెక్స్ ఎరువులు వేసుకున్నట్లు అయితే అన్ని రకముల పోషకాలు ఎరువులు ఉండడం వలన సమ పాలల్లో మొక్కలకు పోషకాలు అందుతాయని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతులు సిద్దిల్లా అప్పారావు,మానేశ్వర్ రావు,రమేష్ ,గిరి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

యస్ .రాయవరం లో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండల కేంద్రమైన ఎస్ .రాయవరం లో భారీ అన్న సమారాధన నిర్వహించారు .గణపతి నవరాత్రుల్లో భాగంగా వెంకన్న పేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధనకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ

ఆదివాసీ మహిళ మృతదేహంతో నిరసన

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీ అజయపురం ఆదివాసీ గిరిజన మహిళ పాంగి మచ్చమ్మ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు. గురువారం అజయపురం గ్రామానికి చెందిన పాంగి మచ్చమ్మ పివిటిజి ఆదివాసీ మహిళ కూలి పని చేసుకోని తాచేరు గెడ్డపై కర్రలతో తాత్కాలికంగా గిరిజనులు నిర్మించుకున్న వంతెనపై కాలు జారి ప్రమాదవశాత్తు గెడ్డలో పడి మరణించిందని తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శుక్రవారం అజయ్‌పురం తాత్కాలిక వంతనపై మచ్చమ్మ మృతదేహాన్ని రెండు కిలోమీటర్లు దూరం మోసుకని వెళ్లి గిరిజనులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అజయపురం గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు ప్రభుత్వానికి అదికారులకు మొరపెట్టుకున్న పట్టించు కోకుండా ఆదివాసీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేసారని తెలిపారు. దీంతో గిరిజనులు తాటిపర్తి అజయపురం గ్రామానికి మధ్యలో గెడ్డపై కర్రలతో కాలిబాట వంతెన నిర్మించు కున్నారని తెలిపారు,దీనిపైగురువారం సాయంత్రం కాలుజారి గెడ్డలో పడి చనిపోవడం జరిందన్నారు దీనికి ప్రభుత్వ మే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

డి ఎస్ ఎన్ ఎల్ యు లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహా ఆవిష్కరణ
సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ పి. శ్రీ నరసింహ, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్

విశాలాంధ్ర-సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో నూతనంగా స్థాపించిన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దేశ మొదట దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య విగ్రహాలను సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ పి. శ్రీ నరసింహ, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ శుక్రవారం ఆవిష్కరించారు. అలాగే లా ర్సిటీలో నిర్మించిన నూతన భవనం అకాడమిక్ బ్లాక్-2 ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వాతావరణం మార్పు మరియు చట్టంపై ఎండోమెంట్ లెక్చర్ ను హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ అయిన వాతావరణ మార్పు మరియు చట్టం అనే అంశం పై ప్రశ%శీ%గించారు. పెరుగుతున్న గ్లోబల్ ఉష్ణోగ్రతలు,హిమ నదుల కరుగుదల, సముద్ర మట్టం పెరుగుదల వల్ల వాతావరణం, ఆర్థిక వ్యవస్థ,మానవ జీవన విధానం ఈ సమస్యను ఎదుర్కోవడానికి అంతర్జాతీయ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం అత్యవసరమని అన్నారు. అలాగే చట్టపరమైన చర్యలు అంతర్జాతీయ స్థాయిలో తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారతదేశంలో పర్యావరణ రక్షణకు ప్రధాన చట్టం, శక్తి పొదుపు చర్యలు, పర్యావరణ రక్షణ కు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ యాక్ట్,నేషనల్ యాక్షన్ ప్లాన్ మరియు క్లైమేట్ చేంజ్ (సౌర,శక్తి) నీటి నిర్వహణ,శక్తి సామర్థ్యం వంటి వనరులు లను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వాటికి సమాజంలోని మనం వహించవలసిన పాత్ర పునరుత్పాదన శక్తిల వినియోగం (సౌర, గాలి) చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వినియోగం, శక్తి పొదుపు పద్ధతులు అనుసరించడం వంటి చర్యలు తీసుకుంటే వాతావరణ మార్పును అధిగమించవచ్చని అన్నారు. క్లైమేట్ చేంజ్ కేవలం శాస్త్రీయ పర్యావరణ సమస్య మాత్రమే కాదని, ఇది చట్టపరమైన సామాజిక బాధ్యత కూడా అవుతుందన్నారు. అంతర్జాతీయ ఒప్పందాలు, జాతీయ చట్టాలు ప్రధాన భాగ్య స్వామ్యం, ప్రజలు భాగస్వామ్యం కలిసినప్పుడే వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించ వచ్చునని అన్నారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ తమ వంతు బాధ్యత నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్ రావు, ఇంచార్జి రిజిస్టర్ డా. విశ్వచంద్రనాథ్ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులే...

బావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులే-ఎంపీపీ బోకం సూర్యకుమారి

విశాలాంధ్ర-సబ్బవరం: మన దేశ భవిష్యత్తు కోసం విద్యార్థులను బావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులేనని స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు అన్నారు.స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎం ఈ ఓ లు ఎస్ లక్ష్మణరావు, ఎం. జె. రవీంద్రబాబుఅధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న పిల్లలను విద్యాభ్యాసం చేసి విద్యార్థులుగా విద్యా బోధనలు చేసి ఈ సమాజానికి సేవలందించే పౌరులుగాతీర్చిదిద్దడంలోఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని కోరారు. అలాగే స్థానిక ఎంపీడీవో పి. పద్మజా మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని వారికి విద్యాబుద్ధులు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. అంతకుముందు స్థానిక తాసిల్దార్ బి. చిన్నికృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య ను బోధించడం కత్తి మీద స్వాము లాంటిదని విద్యార్థులకు విద్యతో పాటు మంచి క్రమశిక్షణ కూడా అలవర్చాలని కోరారు. స్థానిక సర్పంచ్ దెడ్డె%శీ% ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులకు మొదట గురువులు తల్లిదండ్రులైతే రెండో గురువులు ఉపాధ్యాయులేనని,విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్యనున్న బంధం ఎన్నటికీ మరువలేనిదన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో మంచి నైపుణ్యం కనబరిచి ఉపరాష్ట్రపతి గాను, రాష్ట్రపతిగాను భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి పద్మజ, తాసిల్దార్ బి చిన్నికృష్ణ, స్థానిక నాయకులు కొటాన రాము, ఎంపీటీసీ బయలుపూడి దేముడుబాబు, సర్పంచ్ దెడ్డె ప్రసాదరావు,అప్పలనాయుడు , ప్రసాద్ రావు, కెవి రమణ, హేమంత్, వనం భాస్కరరావు, పి.వి.ఆనంద్, సత్యం నాయుడు, కనకారావు, కృష్ణ, శ్రీను, సుధాకర్, కరిముల, శివకుమార్, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం...

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని గురు పూజ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంఈఓ లు ఎస్. లక్ష్మణరావు, ఎం.జె. రవీంద్ర బాబు లు అధ్యక్షతన మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతల పేర్లు ప్రకటించి వారిని ఘనంగా సత్కరించారు.ఉత్తమ ఉపాధ్యాయులను స్థానిక ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, ఎంపీడీఓ పి. పద్మజ, తహసీల్దార్ బి. చిన్నికృష్ణ ల చేతుల మీదుగా సత్కరించారు. సత్కరించిన వారిలో అర్జీ గోవిందం (గంగవరం స్కూల్), బొబ్బ వెంకటరెడ్డి (రాయపుర అగ్రహారం), పైల దేముడు (ఒమ్మి వానిపాలెం), కే.అశోక్ కుమార్ (జాగరపువానిపాలెం) ఎస్సార్ ఎంఎల్ ప్రసాద్ (వంగలి) తోటకూర కళ్యాణి (వెదుళ్ళ నరవ), పి మాధురి (పైడివాడ), బోండా పావని (సబ్బవరపు అగ్రహారం), కే ఎస్ పి రాణి (నాయనమ్మ పాలెం), ఆరిపాక ఉమ (బాటజంగాలపాలెం)ఉన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు అప్పలనాయుడు , ప్రసాద్ రావు, కెవి రమణ, హేమంత్, వనం భాస్కరరావు, పి.వి.ఆనంద్, సత్యం నాయుడు, కనకారావు, కృష్ణ, శ్రీను, సుధాకర్, కరిముల, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు

పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-పాయకరావుపేట : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని కొర్లయ్యపేట, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు వెలగా సూరిబాబు, ఉపాధ్యాయులు కట్టా లోవరాజు లను వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి శివాజీ, సూరాడ గోపి, మోసా శ్రీను, ధైలపల్లి బాబూజీ, మెరుగు సంజీవ్, మైలపల్లి కాసులు, కె.గాలి బాబు, ఎస్. రమణ, సూరాడ అప్పలరాజు, సూరాడ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడి కార్యకర్తకు ఘన సన్మానం....

విశాలాంధ్ర-చోడవరం : గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం చోడవరం మండలం దామనాపల్లి గ్రామంలో అంగనవాడి కార్యకర్త రావాడ కామరాజు ను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ బలిరెడ్డి సత్యారావు, గ్రామ పెద్దలు పాతాళం కాసు, బలిరెడ్డి సత్తిబాబు చేతులు మీదుగా ఆమెకు దుస్సాలుగా కప్పి పుష్పగుచ్చాలు అందజేశారు. గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుర్రు ఆంజనేయులు, చవితిన శ్రీనివాసరావు, బలిరెడ్డి గోవింద, కాసుల అప్పారావు తదితరులు పాల్గొని అంగన్వాడీ కార్యకర్త సేవలను గుర్తించి,ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సన్మానించారు. పలువురు చిన్నారులు గ్రామస్తులు, కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహనీయుడు మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదినం మానవాళికి మహోదయం

నూర్ మసీద్ అధ్యక్షులు షేక్ రెహమాన్ (బాబర్)

విశాలాంధ్ర-కశింకోట: మహనీయుడు దైవాంశ సంభూతుడు మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన మని ఇది మానవాళికి మహెూదయం అని అందుకే నేడు ముస్లిం సోదరులంతా మిలాద్ ఆన్ నబి వేడుకలు జరుపుకుంటూ ఆనందోత్సవాల నడుమ ఆ మహమ్మద్ ప్రవక్త ను తలుచుకుని తరిద్దామని కశింకోట నూర్ మసీద్ అధ్యక్షులు షేక్ రెహమాన్ (బాబర్) పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులు జరుపుకునే మిలాద్ ఆన్ నబి వేడుకలు ఈ సంవత్సరం మహమ్మద్ ప్రవక్త. జన్మించి నేటికి 1500 సంవత్సరాలు కావడం,అందులోనూ శుక్రవారం అవ్వడం వలన ఈ ఏడాది ఈ వేడుకలు మరింత ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మండలంలోని బయ్యవరం అన్సర్ మదిని అవులియా దర్గా నుండి కశింకోట నూర్ మసీద్ వరకు ర్యాలీగా మిలాద్ అన్ నబి వేడుకలు బాబర్ ఆధ్వర్యంలో సాగాయి. బయ్యవరం దర్గా నుండి ప్రారంభమైన ముస్లిం సోదరుల ర్యాలీ గ్రామ పురవీధులలో తిరిగిన అనంతరం ర్యాలీ కశింకోట నూర్ మసీదుకు చేరుకుంది. అక్కడ ప్రార్థనలు అనంతరం బాబర్ మాట్లాడుతూ ప్రపంచానికి మానవీయ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, నైతిక, విలువలను బోధించిన అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ ప్రవక్త తుది శ్వాస విడిచే సమయంలో ఆయన ఒంటిపై ఉన్న బట్టలకు ఎన్నో అతుకులు ఉన్నాయన్నారు. ఇక అతని ఇంట్లో చూస్తే దీపం వెలిగించేందుకు నూనె లేని పరిస్థితి ఉందన్నారు. కానీ ఆయన వెలిగించిన "జ్ఞాన జ్యోతి" మానవజాతికి ఒక దివ్య జ్యోతి అన్నారు. ప్రవక్త జన్మించిన 53 ఏళ్లకు హిజ్రీ క్యాలెండర్ ఆరంభమైందన్నారు. ఇప్పుడు హిజ్రీ 1447 నడుస్తుంది. అంటే మహమ్మద్ ప్రవక్త జన్మించి సరిగ్గా నేటికి 1500 సంవత్సరాలు పూర్తి అయింది. ఆ కారణంగానే ఇంత ఘనంగా ఈ సంవత్సరం మనం ఈ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. అందుకే మన ఇస్లామిక్ చరిత్రలో గొప్పగా జరుపుకునే ఈ మిలాద్ అన్ నబి శుభాకాంక్షలు తెలియజేస్తూ కలిసికట్టుగా శాంతి అహింసలు కలిగి సోదరులమంతా పరమత భేదాలకు తావు లేకుండా కలిసి ఉందామని సకల జనుల సౌభాగ్యం కోరుకుందామని పలికారు. .ఎస్సై లక్ష్మణరావు ర్యాలీ కి ట్రాఫిక్ కు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చారు. ఈ ర్యాలిలో అబ్దుల్ ఖలీమ్ ఆజాద్ , మౌలానా నసీం అక్తర్,నూర్ మసీద్ కార్యదర్శి ఎస్.ఎం.ఏం. ఆలీ, ఎం. ఎ.రబ్బానీ,నూర్ నభి ,ముస్తఫా ఆలం,ఫజిల్ రహ్మాన్, ఐ.ఎం.షరీఫ్,సయ్యద్ సలీం అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బృందావనం కాలనీలో ఘనంగా అన్న సమారాధన

విశాలాంధ్ర-పాయకరావుపేట. పట్టణంలోని బృందావనం కాలనీలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాళ్ల వరహాల బాబు, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, గొల్లపల్లి నాగు, పెద్దిరెడ్డి నాగ వెంకటరమణ, అంబటి రాంబాబు, గొంతిన అనిల్, కుందేటి పండు, చంద కృష్ణ, మడిమల్ల నూకరాజు, సాయి, తరుణ్, పెంకే మోహన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

విశాలాంధ్ర-యలమంచిలి : పట్టణంలో ముస్లిం సోదరులు శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా మిలాద్ ఉన్ నబి ఘనంగా నిర్వహించారు. జామియా మస్జిద్ ఆధ్వర్యంలో ఇస్లామ్ మత స్థాపకులు, శాంతి దూత మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని ముస్లిం సోదరులు అంతా జామియా మస్జిద్ నుండి ఈద్గాహ్ వరకు శాంతి యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, జామియా మస్జిద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ..

గురువులను గౌరవిస్తేనే ప్రగతి

అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం

విశాలాంధ్ర-కె.కోటపాడు : ప్రగతి పథంలో దేశం ముందడుగు వేయాలంటే గురువులను గౌరవించాలని స్థానిక అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం అన్నారు. శుక్రవారం అయ్యన్న విద్యా సంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి, చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల వేశారు. అనంతరం స్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీల విద్యార్థులు అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీంను ఉపాధ్యాయులను,అధ్యాపకులను ఘనంగా సన్మానం చేసి బహుమతులను ప్రధానం చేశారు.విద్యా సంస్థల తరపున ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బసు పోతనను పరిపాలన అధికారి దాట్ల చంద్రశేఖరవర్మ తదితరులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం "అపుస్మా" ప్రధానం చేస్తున్న జిల్లా స్థాయి అవార్డులకు తమ పాఠశాల నుంచి ఎం. సత్యవతి, కె. చంద్రకళ, జి.అప్పారావు, ఎస్. కళ్యాణి, బందారు చెల్లారావు నామినేట్ అయ్యారని, వీరంతా ఈ నెల 13వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీ వై. వి. ఎస్. మూర్తి ఆడిటోరియం జరగబోవు కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులు తీసుకొనున్నారని తెలిపారు. ..